ANDHRA BHOOMI
SEC'BAD ANDHRA PRADESH
Phone: Editorial — 74695
Office — 72234

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	డబ్బు ద్వారా	పోస్టు ద్వారా	విలువ ద్వారా
సంవత్సరానికి	రు. 27-00	28-00	86-00
అర్ధ సంవత్సరానికి	రు. 14-00	15-00	19-00
మూడు నెలలకు	రు. 7-00	8-00	10-00

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

బ్యాలెన్సుషీట్ 1/4 అంగుళం వరకు కాలం అంగుళానికి	4-00
కంటెంట్లు 100 అంగుళాల వరకు	8-00
కంపెనీ ఇండెక్స్ కోరు నోటీసులు	6-00
కంపెనీ అధ్యక్షుల వ్యాసాలు	4-00

సంపుటి 4 : సంచిక 279 ★ సికింద్రాబాద్ 14-7-1964 మంగళవారం ★ 4 పేజీలు : 7 పైసలు

సమితుల పునర్ వ్యవస్థీకరణ చెల్లుబాటుపై చర్చలు పరిశీలన

లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ప్రభుత్వం రాజీనామా చేయవలసిన పరిస్థితి ఉత్పన్నం కాలేదని డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 13

పంచాయితీసమితులను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు చెల్లనేరదని హైకోర్టు తీర్పునిచ్చిన విషయానికి లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అధికప్రాధాన్యం లభించింది.

నేటి సాయంత్రం ఇక్కడజరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సమితుల పునర్వ్యవస్థీకరణకు పంచాయతిరాజ్ మంత్రిగా బాధ్యుడైన డాక్టర్ యం. చెన్నారెడ్డి రాజీనామా చేయాలని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. ఈ ఉత్తర్వు జారీ చేసేముందు న్యాయశాఖతోటి అడ్వకేట్ జనరల్ తోటి మంత్రి చర్చించలేదని తిర్యాలా చివరకు ప్రభుత్వాన్ని అపకీర్తిపాలు చేశారని శ్రీ ఇస్మాయిల్ ఆరోపించినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వానికి వ్యక్తిరేకంగా కోర్టు తీర్పు ఇవ్వడంవల్ల ప్రభుత్వ గౌరవానికి భంగంకలిగే ప్రశ్న లేదని పేర్కొంటూ డాక్టర్ చెన్నారెడ్డిని పార్టీ నాయకుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి పూర్తిగా సమర్థించారు "శాసనాలతో సహా ప్రభుత్వం గైకొన్న చర్యలు చెల్లనేరవని న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చిన సందర్భాలు పెక్కు ఉన్నాయి ముఖ్యంగా సాంఘిక న్యాయసాధనకు ఉద్దేశించిన శాసనాలవిషయంలో అయితే రాజ్యాంగానికి కేంద్ర ప్రభుత్వం సవరణలు చేసింది ఈ విషయంలో కూడా అసాధారణమైనదేమీలేదు. హైకోర్టు తీర్పు దృష్ట్యా సమితుల పునర్వ్యవస్థీకరణకు చెల్లుబాటు చేయడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పోటీ పార్టీ సభ్యులతోటి సంప్రతించే సమితుల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన నిర్ణయాలు గైకొనడం జరిగినదని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పినట్లు తెలుస్తున్నది. న్యాయశాస్త్ర అంశాలపై నిపుణుల అభిప్రాయాన్ని తెలుసుకోవడం కూడా జరిగింది. న్యాయశాస్త్రానికి వివరణ చెప్పకోడదానికే ఈ తీర్పు సంబంధించినదని ప్రభుత్వం భావిస్తూ చేయాలని ఈ తీర్పులో ఎక్కడా లేదని ఆయన అన్నారు తాను ఏ చర్యగైకొన్నా అది సరయినదనేపూర్తి విశ్వాసంతోటే గైకొన్నానని ఈ పునర్వ్యవస్థీకరణ విషయం దురుద్దేశ్యంతో వ్యవహరించినట్లు ఎవరైనా రూపొందిస్తే పదవినుండి నిష్క్రమించడానికి సిద్ధంగా ఉన్నానని డాక్టర్ చెన్నారెడ్డి అన్నట్లు తెలుస్తున్నది

కౌన్సిల్ చైర్మన్ పదవికి అభ్యర్థి

లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసే అధికారాన్ని అంతకు ముందు నాయకునికి పార్టీ సంక్రమింపచేసింది. కౌన్సిల్ చైర్మన్ డిప్యూటీ చైర్మన్ లుగా శ్రీ యుతులు యం. హనుమంతరావు, టి. యస్. రాజులు చేసిన సేవలు ప్రశంసిస్తూ పార్టీ అంతకుముందు తీర్మానించింది కౌన్సిల్ చైర్మన్ పదవికి శ్రీ హనుమంతరావు సమర్పించిన రాజీనామాను పార్టీ అంగీకరించింది.

ఇరిగేషన్ ప్రాజెక్టులక్రింద భూమి వెలభివృద్ధిపన్నును ప్రాజెక్టులవల్ల ఫలితం వనకూడకముందే విధించడానికి ఉద్దేశించిన బిల్లుపైన, వంటకాల్వలబిల్లుపైన కూడా సమావేశం చర్చించింది. నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులక్రింద వంటకాల్వలు త్రవ్వడానికి కేంద్రప్రభుత్వం ఇవ్వజూపిన 13కోట్ల రూపాయలను అభివృద్ధిచేసుకోవడానికి వీలుగా వంటకాల్వల బిల్లును వీలయినంత త్వరలో శాసనం చేయాలని పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి అన్నారు. 1966 జూన్ కల్లా నాగార్జునసాగర్ నుండి ఆరున్నర అడుగుల ఎత్తులకు నీరు లభిస్తుంది. సకాలంలో వంటకాల్వలను త్రవ్వడం పడంతో ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉండదని ఆయన వివరించారు.

పది అడుగుల రూపాయలకు మించి వ్యయమయ్యే ప్రాజెక్టుల క్రింద కలభూమిపైనవే ప్రాజెక్టులవల్ల ఫలితం వనకూడక ముందుఅభివృద్ధిపన్నునువిధించే అవకాశమే ప్రస్తుతం ఉన్నదని పన్ను బిల్లుగురించి వివరిస్తూ మంత్రి అన్నారు. ప్రస్తుత బిల్లు ప్రాచారమయితే అరువాయిదాలతో చెల్లించేట్లు ఎకరానికి200 చొప్పున, మాగాణిభూములైతే పందరూపాయల చొప్పున అభివృద్ధి పన్ను విధించవచ్చు మెట్టభూములు రైతులకు దానిని చెల్లించగల స్థోమతు ఉన్నదా అని కొంతమంది సభ్యులు సంశయం ప్రకటించినట్లు తెలుస్తున్నది. దానిమీదట వారికి భూమి తనఖా బ్యాంకులు సహాయం చేయవచ్చని సూచించడం జరిగింది. మూడింటి కెంటు వడ్డీతో సులభత ప్రకటించిన గ్రామాలలోనే పన్ను విధించడం ఆలస్యం చేయడం పార్టీ కార్యకర్తలు శ్రీ బసవంతం వ్యక్తిగా విశేషములను తెలిపారు.

పెదనందిపాడు ఎగువ కాలువ పథకానికి రాష్ట్రప్రభుత్వ మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 13

రాష్ట్ర ప్రభుత్వం పెదనందిపాడు ఎగువ కాలువ ఇరిగేషన్-మంచినీటి సరఫరా పథకాన్ని మంజూరుచేసింది గుంటూరు జిల్లాలో కాలూ కాలకు చెందిన 60 గ్రామాలకు ప్రయోజనాలు చేకూర్చే ఈ పథకాని కయ్యేవ్యయం 70 లక్షలు.

పథకానికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిని కోరమన్నట్లు మంత్రి అలపాటి వెంకటరామయ్య నేడు అసెంబ్లీలో చెప్పారు.

సమితుల వ్యవహారంపై దర్యాప్తు జరగాలని నందాకు రంగా విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)
నిడుబ్రోలు, జూలై 13

రాష్ట్రంలో పంచాయతి సమితుల పునర్ వ్యవస్థీకరణనుండి, ఎన్నికలు తదితరాంతరం హైకోర్టులో పిటిషన్లు దాఖలు కావడంవరకు జరిగిన అన్నింటి సమగ్రంగా దర్యాప్తు చేయడానికి గాను సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాలో నియమించాలని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా కేంద్ర హోం మంత్రి శ్రీ నందాకు ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది

దక్షిణ రొడీషియా, గయానాలపై ప్రధానుల చర్చ సమాప్తి

ఆసియాఫ్రికా దేశాల వైఖరికి ఇతోధిక మద్దతు

లండన్ జూలై 13 (పి టి ఐ)

కామన్వెల్త్ ప్రధానుల సభ నేటి ఉదయం సమావేశంలో దక్షిణ రొడేషియా బ్రిటిష్ గియానా సమస్యలపై చర్చ పూర్తయింది నేటి సమావేశంలో మరి 7గురు నాయకులు ఆసియాఫ్రికా దేశాల వైఖరిని బలపరుస్తూ మాట్లాడినట్లు తెలుస్తున్నది వారిలో కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ కూడా ఉన్నారు.

దక్షిణ రొడీషియాలో రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని నిర్బంధ విధానాలను స్వస్తి చెప్పాలని రాజ్యాంగంలో మార్పుల గురించి చర్చచేసి నిమిత్తం సమావేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న అభిప్రాయాన్ని పక్షంలందరు ప్రకటించారు

ప్రధానమైన ఈ విషయంపై సయుక్త ప్రకటన ముసాయిదాను 15 దేశాల ప్రతినిధి వర్గాలకు చెందిన అధికారులు రూపొందిస్తారు ఈ ముసాయిదాను రేపు లేదా బుధవారం నాడు ప్రధాన మంత్రులకు అందచేస్తారు

చర్చలలో పాల్గొని తమ అభిప్రాయాలతో పాటు దక్షిణ రొడీషియా ప్రధానితో మొదట సంప్రతింపులు జరపడం అవసరమన్న బ్రిటిష్ వైఖరిని కూడా సంయుక్త ప్రకటనలో పొందు పరచగలరని నిర్వహణీయ వర్గాల వారు నిర్ధారించారు

బ్రిటిష్ గయానా సమస్య

బ్రిటిష్ గయానా సమస్యపైవత్తిడి తెచ్చాలని పాకిస్థాన్ ప్రకటించినట్లు తెలుస్తున్నది దాని ప్రభావాన్ని కామన్వెల్త్ దేశాల ప్రతినిధులతో ఆ ప్రతినిధి వర్గాన్ని పంపాలని కొందరు నాయకులు సూచించగా, అట్టి ప్రతినిధి వర్గం ద్వారా సత్ఫలితాలు చేకూరగలవని తాను భావించడంలేదని బ్రిటిష్ ప్రధాని పర్ ఎరిక్ విలియమ్స్ అన్నారు. పరిష్కార మార్గాల అన్వేషణకు ముందట ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని కూడా ఒక సూచన చేసారు

కామన్వెల్త్ దేశాల ప్రజలమధ్య సన్నిహిత సహకారాన్ని పెంపొందించడానికి అనుసరించవలసిన మార్గాల గురించి మధ్యాహ్నం సమావేశంలో చర్చ జరుపుతారు.

నగర వాణిజ్య ప్రముఖుడు ఇటాలియా కాలధర్మం

హైదరాబాద్, జూలై 13

వాణిజ్య ప్రముఖుడు, ధార్మికుడు శ్రీ డి. డి. ఇటాలియా నేటి సాయంత్రం గం. 6-15 లకు ఇక్కడ వారి స్వగృహంలో కాలధర్మం చెందారు ఆయన వయస్సు 83.

శ్రీ ఇటాలియా పెక్కు సాంఘిక విద్యాసంస్థలకు ఉదారంగా విరాళాలు ఇచ్చారు. ఆయన లేఖరక్త పరాయణుడు అయిన కాంగ్రెస్ సభ్యుడుగా లోకల్ బోర్డు మెంబరుగా సభ్యత్వం వహించారు

న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జూలై 13

ప్రారంభం	11.23
ముగింపు	11.28

అనంతపురంవద్ద ఖైదీలకు వ్యవసాయ వృత్తి శిబిరం

హైదరాబాద్ జూలై 13 పి టి ఐ.

అనంతపురం వద్ద సుమారు 400 యకరాల బంజరుభూమి సేకరించి అక్కడ ఖైదీలకోసం వ్యవసాయవృత్తి శిబిరం ఏర్పాటుచేయడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు జైళ్ల మంత్రి శ్రీ పి. నరసింహారావు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

ఈ శిబిరాన్ని 100 మంది ఖైదీలతో ప్రారంభించి తరువాత సంఖ్యను పెంచుతామని 150కి పెంచుతారని ఆయన చెప్పారు ఈ శిబిరంపైన పాలు వారి వ్యయం లక్షా 15 వేల రూపాయలు 3 లక్షల 71 వేల రూపాయలు కాగలదని ఆయన తెలిపారు.

ఈ శిబిరంలో ఖైదీలకు వ్యవసాయ వృత్తి గురించి శిక్షణ ఇస్తారు తద్వారా విడుదలైన తరువాత వ్యవసాయం చేసుకొంటూ సామూహిక జీవితం గడపడానికి వారికి అవకాశం కలుగుతుంది కొత్త పెంపకం వడ్డంగం మొదలైన పరిశ్రమలలో కూడా వారికి శిక్షణనివ్వే ఏర్పాట్లు ఈ శిబిరంలో ఉంటాయి.

తుంగభద్ర గురువాలువ యీ స్థలం నుండే పోతుందికాబట్టి నీటి పరఫరా సమృద్ధిగా ఉంటుంది.

పంచాయతీల బిలుకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్ జూలై 13

పాంతీయ సమితి ఎన్నికలకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది

సర్పంచ్ ఉప సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు సవరణలు వచ్చాయి గాని అవి వీగిపోయాయి రెండు సవరణలు ప్రతిపక్ష సభ్యులు డివిజన్ కోరారు అయితే అవి కూడా వీగిపోవడం జరిగింది సర్పంచ్ ఉపసర్పంచ్ ఎన్నికకు సంబంధించిన నిబంధనను మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య సమర్థించారు

చేసుకున్న డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శివి విశ్వేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్) శ్రీ రాజగోపాల నాయుడు (స్వతంత్ర) శ్రీ లక్ష్మణస్వామి (కమ్యూనిస్టు) శ్రీ పి. సీతారామయ్య (సి డి ఎల్ ఎఫ్) ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు

బిల్లును పునః పరిశీలనకుగాను పాంతీయ సంఘానికి పంపించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ త్రోసివేసింది.

సమితుల బిల్లుపై చర్చలు వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 13

పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తుల చట్టం సవరణకు ఉద్దేశించిన బిల్లులోని ఒక అంశంపై పాంతీయ సంఘం చేసిన సిఫారసుపట్ల అధికార పక్షం ప్రతిపక్ష సభ్యుల నడుమ విగ్రహవివాదం ఏర్పడటంతో ఈ బిల్లుపై అసెంబ్లీ పరిశీలన తిరిగి నిలిచిపోయింది

జిల్లా పరిషత్తులలో మార్పులుచేసుకొన్న జాబితాలను రద్దుచేస్తూ కొన్ని పాంతీయ సంఘాలు జారీచేసిన నోటీసు శాసనం చెల్లుబాటు చేయడానికి ఉద్దేశించిన అంశాన్ని బిల్లులో పొందుపరచాలని పాంతీయ సంఘం తన సిఫారసులలో సూచించింది ఇదివరకే జరిగిన సమితి ఎన్నికలను చెల్లుబాటు చేయడ కూడా ఈ అంశం ఉద్దేశ్యం.

పాంతీయ సంఘం సమర్పించిన బిల్లును యథాతథంగా పరిశీలనకు స్వీకరించినప్పుడు శ్రీ పి రాజగోపాల నాయుడు (స్వతంత్ర) పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చారు బిల్లు ఆశయాలను ప్రవేశపెట్టడానికి గల కారణాలను పేర్కొంటూ చేసిన ప్రకటనలో దీని ప్రస్తావన లేదు కాబట్టి తాను అధ్యంతరం తెలుపుతున్నట్టు ఆయన అన్నారు

ఆ ప్రకటనలో తత్సంబంధమైన సవరణనూ పేర్కొనే అవసరంలేదని స్పీకరు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

ఎన్నికలను చెల్లుబాటుచేయడం బిలు ఆశయం కాదనీ అందువల్ల ఎన్నికలను చెల్లుబాటు చేయడానికి ఉద్దేశించినదికాబట్టి ఆసవరణ ముఖ్యమైనదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. ఈబిల్లు ఆశయాల పరిమితులలోని అంశాలకే సవరణ సూచించాలని, అసలు విషయానికి సంబంధించి సవరణ ఉండాలని శ్రీ ఎ వెంకటేశ్వరరావు (కమ్యూ) అన్నారు

హైకోర్టు నిర్ణయాలను వక్రీంపచేయకుండా నివారించడానికే ఈ సవరణను ప్రతిపాదించారని, అవసరమైతే దానికోసం మరో బిల్లును ప్రవేశపెట్టి ఉండవచ్చని ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరు అన్నారు.

స్పీకరు: ప్రభుత్వం తప్పుచేస్తే చేయనివ్వండి. ఈ విషయాన్ని తరువాతపరిశీలించవచ్చు.

ప్రభుత్వం తప్పులు చేయకుండా చూడడానికి, న్యాయము, పక్షపాతము అయిన పద్ధతులలో పరిపాలన జరిగేట్లు చూడడానికి తాము సభలో ఉన్నామని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. "అటువంటి క్రమ విరుద్ధమైన తప్పుడు చర్యలకు మేము బాధ్యులంకాము" అని ఆయన అన్నారు.

బిల్లును సవరించేఅధికారం ప్రభుత్వానికి ఉన్నదవడం నిస్సందేహాయమనీ, అయితే ఆ అధికారాన్ని దుర్వినియోగపరచకోరాదనీ శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు. ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగ పరచుకొంటున్నదనే విషయం స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు బిలు స్వరూపాన్నే సూచిస్తే ఇదేదో సవరణ ఉండ రాదనీ కూడా ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లాకుల పునర్వ్యవస్థీకరణకు ఈ బిలు సంబంధించినదికాగా సవరణ మాత్రం జిల్లాకుల ఎన్నికలకు సంబంధించి ఉన్నదని ఆయన అన్నారు.

ప్రస్తుత విషయానికి సంబంధించినదికాదు కాబట్టి సవరణ ప్రతిపాదించడానికి 128 (ఇ) నిబంధన ప్రకారం ఏడు రోజుల నోటీసు ఇవ్వాలని తను ప్రత్యేకంగా పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెస్తు శ్రీ ఎన్. రాజారావు (కమ్యూ) అన్నారు కాని ఈ విధానాన్ని తాను పాటించలేదని స్పీకరు అన్నారు.

ఈ విషయంపై న్యాయశాఖాలను వివరిస్తు ఇటువంటి సవరణలను పాంతీయ సంఘం సూచించకుండా నిబంధనలు నిరోధించవని న్యాయశాఖ మంత్రి శ్రీ పి వి ఎల్. నరసింహారావు అన్నారు బిలుతో ఈ సవరణ సంధం లేనిదికాదనీ బిలు ఆశయాలు పరిమితులలోనే ఈ సవరణ ఉన్నదనీ ఆయన అన్నారు.

ఎట్టి సంశయానికి ఆస్కారం లేకుండా ఉండడానికి ఈ సవరణను ప్రతిపాదించనుద్దేశించినట్లు ఆయన తెలిపారు

చట్టంలోని ఒక నిర్దిష్ట అంశాన్ని సవరించడానికి ఉద్దేశించడం జరిగినదని, అంతతప్పు వల్లనే సవరించడానికి దీనిని ఉద్దేశించలేదని స్పీకరు కూడా అభిప్రాయ పడ్డారు

ఈ దశలో సభ రేపు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు వాయిదా పడింది.

దీనిని పరిశీలనకు స్వీకరించే ముందు తీర్మానాన్ని ప్రతిపాదించే నిమిత్తం స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ఇచ్చిన నోటీసును స్వీకరించారు బిలుపై పరిశీలన జరిపే సందర్భంలో చర్చించే అవకాశం ఉంటుందని స్పీకర్ అన్నారు.

విశాఖపట్నం హార్బర్ కార్మికులసమ్మె విరమణ

హైదరాబాద్, జూలై 13

విశాఖపట్నం హార్బర్, రేవు కార్మికుల యూనియన్ గడచిన ఐదురోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను నేడు విరమించింది యూనియన్ సభ్యులు 42 కోరికలను పరిశీలించడానికి పోర్టుట్రస్టు చైర్మన్ ఇచ్చిన హామీని పురస్కరించుకొని సమ్మె విరమణ జరిగింది.

హోమ్‌మంత్రుల చర్చల రెండవ ఘట్టం

పాకిస్థాన్ నుండి వస్తామానం రాలేదని వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 13 (పి టి ఐ)

ఇండియా, పాకిస్థాన్ హోమ్ మంత్రుల సమావేశం గురించి పాకిస్థాన్ నుండి భారత ప్రభుత్వానికి ఇంతవరకు ఎట్టి వస్తామానము రాలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు.

ఇండియా పాకిస్థాన్ హోంమంత్రుల రెండవ సమావేశం ఈ నెలలో చేయాలని, ఆగస్టు నెలాఖరు లోగానే జరగాలని శ్రీ టి టి కె. తామా అనుకున్నట్టు లండన్‌లో అయూబ్ ఖాన్ ప్రకటించారు. దీనిపై విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా విదేశాంగ ప్రతినిధి పై విధంగా చెప్పారు.

లాల్ బహదూర్‌తో జయప్రకాశ్ చర్చ

న్యూఢిల్లీ జూలై 13 (యు ఎస్)

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని 45 నిమిషాల పేపు సంభాషణలు జరిపారు

పెకింగ్‌కు కాంగో రాయబారి

కైరో జూలై 13 (పి టి ఐ)

తమ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నదని కాంగో ప్రభుత్వం పెకింగ్‌కు ఆక్షేపణ తెలియచేసింది కాంగోలో తిరుగుబాటు దళాలకు రైఫిల్ సహాయం చేస్తున్నదని కాంగో ప్రభుత్వం ఆరోపించింది.

చౌకడిపోల సంఖ్య హెచ్చించాలని నగర శాసనసభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 13

నగరంలోని నియోజకవర్గాలకు చెందిన ఐదుగురు శాసనసభ్యులు ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డిని నేడు కలుసుకొని, జంట నగరాలలో చౌకడిపోలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని కోరారు.

నగర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడైన శ్రీ ఎర్రం సత్యనారాయణ నాయకత్వంలో మంత్రిని కలుసుకొన్న శాసన సభ్యుల ప్రతినిధివర్గంలో శ్రీ యుతులు యం. యం హాషిమ్, ఎం. ఎ. రషీద్, టి. అంజయ్య, అబూ యూసుఫ్ ఉన్నారు.

చౌక డిపోలనుండి బియ్యం కొనడంలో సామాన్యప్రజలు పడుతున్న బాధలగురించి వారు మంత్రికి తెలియచేసారు.

నగరంలో ఇప్పుడున్న 200 చౌక డిపోలు ప్రజల అవసరాల దృష్ట్యా చాలవనీ అందువల్ల చౌక డిపోలను ఎక్కువగా ఏర్పాటు చేయడమో లేదా రేషనింగ్ పద్ధతి ప్రవేశపెట్టడమో జరగాలని వారు చెప్పారు.

నిజామాబాద్ బియ్యాన్ని చౌక డిపోల ద్వారా సరఫరా చేయవలసిన దిగా వారు సూచించారు.

అతర్యాత శ్రీ ఎర్రం సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ, చౌక డిపోల సంఖ్యను హెచ్చించే యోచన కేంద్ర ప్రభుత్వానికిలేదని శ్రీ జలరామిరెడ్డి తనతో చెప్పారని పేర్కొన్నారు.

నగరంలో ఉన్న చౌక డిపోలను తనఖీ చేయవలసిందని ప్రతినిధి వర్గ సభ్యులు మంత్రిని కోరారు.

రష్యా సహాయంతో చిన్న టాంకుల తయారీకి యోచన

న్యూఢిల్లీ, జూలై 13 (పి. టి. ఐ)

సోవియట్ సహాయంతో భారత దేశంలో చిన్న టాంకులను తయారు చేసే అవకాశాలను గురించి రక్షణ మంత్రి శ్రీ చవాన్ రష్యా సందర్శించినపుడు చర్చించగలరని తెలుస్తున్నది. శ్రీ చవాన్ నాయకత్వాన ఇండియా రక్షణశాఖ ప్రతినిధివర్గం ఆగస్టు 28వ తేదీన మాస్కోకు బైలుదేరు తున్నారు. ప్రతినిధివర్గం రష్యాలో పదిహేను రోజులు ఉంటారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వదేశం తిరిగిరాక

న్యూఢిల్లీ, జూలై 13 (పి టి ఐ)

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు విదేశపర్యటన నుండి తిరిగి వచ్చారు.

నిర్మల్ పోలీసు కాల్పులపై న్యాయవిచారణకు ఉత్తర్వు

హైదరాబాద్, జూలై 13 (యు.ఎస్.ఐ, పి టి ఐ.)

ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జూలై 6వ తేదీనాడు జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణకు ప్రభుత్వం ఉత్తర్వు చేస్తున్నట్టు రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రకటించారు.

పదిమంది సభ్యులు తమకు చెప్పిన మాటలే అసెంబ్లీలో విజ్ఞాపన పత్రాలు ముఖ్యమంత్రి అన్నారు ఈ విషయం ఆమాయకులపై విద్యార్థులు కాల్పులకు గురిఅయ్యేటట్టు పరిణమించి సందర్భం తీవ్రవిచారాన్ని ప్రకటించారు ఈ పరిస్థితిని చాలా జాగ్రత్తగా వ్యవహరించి అదుపులో పెట్టవలసివచ్చిందని అన్నారు.

వివరాలు

ఆ రోజుఉదయం నివాసాలను తెల్పుతూ ముఖ్యమంత్రి అన్నారు [illegible] ఆ రోజు [illegible] విద్యార్థులు [illegible] ఆ రోజు [illegible] ఆ రోజు [illegible] ఆ రోజ

పంచాంగం
మంగళవారం
14-7-1964

శ్రీ క్రోధినామ సంవత్సర ఆషాఢ శుద్ధ పంచమి సూర్యోదయం 5-56 సూర్యాస్తమయం 6-25, వర్జ్యం 1-48 నుంచి 3-20 వరకు

ఆంధ్రభూమి
మంగళవారం, 14 జూలై 1964

పెకింగ్‌ముఖా వారి విచ్ఛలవిడి వర్తన

చైనాలోని పెకింగ్ కమ్యూనిస్టు ముఖా ఆమోదించిన తీర్మానాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి యత్కించిత్ ఆగ్రహం కలిగిందని కొన్ని పత్రికల వార్త. పెకింగ్‌తో మన ప్రభుత్వం ముఖాముఖి సంప్రదింపులు జరిపి పరిహరించు సమస్యను పరిష్కరించుకోవాలన్న తీర్మానం కేంద్ర హోమ్‌శాఖకు అందోళన కలిగించిందట. ఇవాళ కొత్తగా ఆందోళన చెందడం విశేషం. ఈ తీర్మానం వెలువడిన తర్వాతగాని పెకింగ్ కమ్యూనిస్టు ముఖా నిజస్వరూపం, దురుద్దేశాలు, కేంద్రహోమ్‌శాఖకు తెలియవనుకోవాలా?

ఆ తీర్మానాన్ని బట్టి చూస్తే, శాంతియుత పరిష్కారానికి భారతదేశమే విముఖంగా ఉందనే తప్పుడు అభిప్రాయం లోకంలో కలగడానికి అవకాశం ఉందని కేంద్ర హోమ్‌శాఖ గ్రహిస్తున్నది. నిజాన్ని తలక్రిందులు చేసి అంత ఘోరమైన తీర్మానాన్ని పెకింగ్ ప్రోద్బలంవల్ల చేసి ఉండవచ్చునని అనుమానిస్తున్నది. హోమ్‌శాఖ అమాయకత్వాన్ని ఏమని అర్థం చేసుకోవాలో తెలియదు. ప్రభుత్వాన్ని పూర్తిగా లోకువ కట్టి బాహాటంగా పెకింగ్ ప్రచారం చేస్తున్న ముఖా, మావోసేటుంగ్ పటాన్ని అంత బహిరంగంగా పూజిస్తున్న ముఖా లోలోపల శత్రువుకు పంచమాంగ దళంగా పని చేయకుండా మీరుకుంటుందా? ఐనా సరే కేంద్రప్రభుత్వం సహిస్తున్నది.

పెకింగ్ ముఖా పోకడలు చూసి ప్రజలు విస్తుబోతున్నారు; ప్రభుత్వపు నిస్సహాయత చూసి ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు; తక్కిన రాజకీయ పార్టీలు కంగారు పడుతున్నాయి. సాధారణ కాంగ్రెస్ నాయకులకు బాధకరంగా ఉంది. అఖిలభారత అధికార కమ్యూనిస్టు పార్టీ సైతం పెకింగ్ ముఖా జాతీయ విద్రోహ పాత్రను ఖండిస్తున్నది. దేశమంతటా అసంతృప్తి, ఆగ్రహ మూకలుగుతున్నా, సాధుపుంగవుడు శ్రీ నందా మాత్రం అలా చూస్తూ ఊరుకుంటున్నారు. "అనేక అంశాలు మా గుర్తింపులోకివచ్చాయి; సముచితమైన సమయంలో సముచితమైన చర్యలు తీసుకోబడతాయి." — అని నిర్లిప్తంగా సెలవిచ్చారు. ఆయన నిప్పుడు యోగాభ్యాసం చేస్తున్నారుకనుక, యోగిగా యిదంతా లీలగా కనబడవచ్చును. కాని హోమ్ మంత్రిగా జాతీయ విద్రోహ శక్తులనుండి దేశాన్ని కాపాడవలసిన బాధ్యత ఉంది కదా!

అత్యవసర పరిస్థితి చట్టం అమలులో ఉంది. డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టం ఉంది. వాటి ప్రయోజనమేమిటి?

జాతీయ విద్రోహులు, పంచమాంగదళం జాతీయ సంపదను, ఆహార ధాన్యాలను నాశనం చేసే పరిస్థితులు ఏర్పడ జాతీయ భద్రత దృష్ట్యా అణచివేయడంకోసం కాదా? కాని పెకింగ్ శక్తులు విచ్ఛలవిడిగా రాయ్ముని విరుచుకొని సంచరిస్తున్నారు; ఖాళీ సూర్యోదయాలు అరుపులు అరుస్తూ ప్రజలు తిరుగుబాటు సాగించకపోయినా అమెరికా బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, ఇటలీ, జపాన్ తదితర పెట్టుబడిదారి దేశాలలో ప్రజా ఉద్యమాలు లేకపోయినా మొత్తంగా ఇవన్నీ లేకపోయినా, మనలను ఎదుర్కొనే అంతర్జాతీయ అభివృద్ధి నిరోధక శక్తులీ నాడు ఘనీభవించలేదు. ఆ ఎక్కువ బలంగా వుంటుంటే విధంగా అలాంటి పరిస్థితులలో మనం విజయం సాధించగలిగి వుండేవారమా? అన్నటి కాదు. ఒకవేళ మనం విజయం సాధించినా దాన్ని నిలబెట్టుకోగల్గి వుండేవారం కాదు."

ఇది 1949 లో మావోసెటుంగ్ అన్న మాటలు కాని, ఈనాడు, చైనా "సిద్ధాంత పేత్తలు" వాటినన్నిటిని తోసిపుచ్చుతున్నారు. విప్లవ తుఫానుల మండలం ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలకు మారిందని ప్రకటిస్తున్నారు. 1963 జూన్ 14 వ తేదీన చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం రాసిన జాబులో 8 వ పేరాలో ఇలా వుంది:

"ఒక విధంగా చూస్తే, ప్రపంచ జనాభాలో అత్యధిక భాగమైన యీ ప్రాంతాల ప్రజలు సాగించే విప్లవ పోరాటం మీదనే అంతర్జాతీయ శ్రామిక వర్గ విప్లవం అంతా ఆధారపడి వుంది" 1963 సంవత్సరాంతంలో కియూ షాన్-చి ఇలా అన్నాడు: "చైనా ప్రజలు అనేక సంవత్సరాలుగా సాగించిన విప్లవంలోను ఇప్పుడూ కూడా ప్రధానంగా తమ స్వశక్తి మీదనే ఆధారపడటం అనే విధానాన్ని విడువకుండా అవలంబిస్తున్నారు. లైటనుండి వచ్చే నివాళాన్ని ఉపసాధనంగానే తీసుకుంటున్నారు."

ఆ విధంగా, పన్నెండు శ్రామిక సన్నిలందరూ సమిష్టిగా సాగించే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నుంచి, దాన్ని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు మాత్రమే పరిమితం చేసే స్థితికి, "ప్రధానంగా స్వశక్తి మీదనే ఆధారపడే" స్థితికి చైనా వాయకులు పరిణామం చెందారు. అంటే అంతర్జాతీయత నుండి జాతీయతకు, గొప్ప దేశం అనే దురహంకారానికి దిగజారారు.

వారి చర్యలు మీకు తెలుస్తున్నాయి?

చైనా వాయకుల చేష్టలే వారి మాటలకంటే ఎక్కువస్పష్టంగా వున్నాయనేది గమనించాలి. వారి చర్యలు చూస్తే చైనా కమ్యూనిస్టు వాయకులు తాము అంత ఉదారంగాను, అదేపనిగాను, వాదించే ఆ నూడు ఖండాలలో అయినా ఏ విధంగానూ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగించే ఉద్దేశంలో లేరని బోధపడుతుంది ఆ మూడు ఖండాలలోను వారిచర్యలు చూడండి

ఆసియాలో

లెబనీస్ పత్రిక "అల్-అహబార్" ప్రకారం, బాగ్దాద్ లోని కార్మికులపై ఘోర రక్తపాతం జరిపినప్పుడు, చైనా వాయకులు కమాయిపా వారైన ఇరాక్ ప్రజలతో మర్యాదపూర్వకమైన సందేశాలను పంపించుకోవడం చేశారు. వారికి ఆయుధాలను కూడా ఇస్తామని చెప్పారు.

ఆఫ్రికాలో:

గబన్‌లో ఆ పరిస్థితిని "చక్కబరచడం" కోసమని ఫ్రెంచి పేరాషూట్ సేనలు దానిపై దాడిచేసినప్పుడు ఆ చర్య ప్రపంచ ప్రజాస్వామికవాదులందరికీ ఆగ్రహం కలిగించింది. ఒక్క చైనా పత్రికలు మాత్రమే దానిపై మౌనం వహించాయి, ఇది బహుశా ఫ్రెంచి సామ్రాజ్యవాదులు చైనా ప్రజా రిపబ్లిక్‌ను గుర్తించినందుకు విశ్వాసాన్ని తెలియజేయడానికే కావచ్చు.

లాటిన్ అమెరికాలో:

విప్లవ క్యూబాపై అమెరికన్ దురాక్రమణ ప్రమాదం పర్వడి ప్రపంచ మంతా యుద్ధంలో చిక్కుకునే పరిస్థితి వచ్చినప్పుడు చైనా వాయకులు చెప్పగొట్టే విధానం అవలంబించి, పోరాటంలో అజ్ఞం పోశారు. భారత చైనా సరిహద్దులలో సాయుధ సంఘర్షణను విస్తృతం చేశారు. ఆ విధంగా వారు, అమెరికన్ "దుర్మార్గుల" విధానాన్ని మరింత సుకరం చేశారు.

చైనా వాయకులు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల ప్రజలతో మాటలతో సరసమాడుతున్నారు. యూరప్‌లోని సోషలిస్టు దేశాలకు పశ్చిమ దేశాలలోని విప్లవోద్యమాలకు వారి పోటీ పెడుతున్నారు. అంతేగాని, ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాల ప్రజల ప్రయోజనాలను గురించి కించిత్తు కూడా పట్టించుకోవడం లేదు. ప్రపంచ విప్లవోద్యమంపై తాము నాయకత్వం వహించడంకోసమని ఆ ఉద్యమాన్ని దీల్చడానికీ, దాన్ని తమ గొప్ప దేశపు ప్రయోజనాలకోసం వినియోగించుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

చైనా వాయకుల వ్యాధి

చైనా వాయకులకు పట్టిన గొప్ప దేశం అనే దురహంకారపు వ్యాధి ఏ విధంగానూ ఆస్మికంగా సంభవించినదికాదు. దాన్ని గురించి వి.ఐ. లెనిన్, ఆ కాలంలోనే హెచ్చరించాడు. పోమ్ ఇస్టు విప్లవాన్ని సాగించిన దేశం అంత వెనుకబడివున్న దేశం దాని వ్యవసాయం ఉత్పత్తి ఎంత తక్కువదిగాను వుంటాయనైనదిగాను వుంటుందో దానిలో పెటి బూర్జువా దురభిప్రాయాలు జాతీయ సంకుచిత తత్వమూ జాతీయ దురహంకారమూ అంతఎక్కువగాను అంత మొండిగాను వుంటాయి. ఈ పరిస్థితులలో సోషలిస్టుదేశాల నాయకులకు దృఢమైన అంతర్జాతీయ తత్వమూ, శ్రామిక శిక్షణ ప్రత్యేకించి అవసరమవుతాయి.

పాపం! చైనా వాయకులకు యీ రెండూ లేవు. పెటి బూర్జువా ధోరణులు వారిని ఆవహించాయి. వారి తలలు తిరుగుతున్నాయి. వారు పెద్ద పీటలమని నివసి అయినా చేయనచ్చునని, ఆర్థిక సూత్రాలు కూడా వారికి లోంగాలని అనుకుంటున్నారు.

"పెద్దగంతు" విధానాన్ని అవలంబించినప్పుడు "అయిదారు సంవత్సరాలలో మేము కమ్యూనిస్టు సమాజంలో వుంటాము అని యీ పెకింగు దుందుడుకువాదులు గర్వంతో ప్రకటించారు. దేశాన్ని "సూపర్ పారిశ్రామిక వంతం" చేయడం అనే విధానం పూర్తిగా విఫలమయ్యేసరికి, వారు మరో చివరకు పోయారు. ప్రధానంగా రైతాంగంమీదనే ఆధారపడాలి" అనే విధానాన్ని ప్రకటించారు.

ఇది కూడా పెటి బూర్జువా సిద్ధాంతాన్నే తెలియ చేస్తుంది. ఎందుచేతనంటే, తీవ్రమైన చారిత్రక మార్పులు సంభవించినకాలంలో ప్రత్యేకించి పరిస్థితులు తల్లక్రిందులైనప్పుడు, యీ పెటి బూర్జువా పక్షభావానికి లోనైన వారికి పూర్తిగా మతులు పోతాయి చేసిన తప్పులను గురించి నిదానంగా పరిశీలించడానికి, వాటి పరిణామాలను ఎదుర్కొనడానికి ధైర్యం కూడా మరి కొన్ని కొత్త తప్పులను చేస్తారు. ఈ తప్పులకు అవలంబించిన విధానాలను నిందిస్తారు

చైనా నాయకులు దీన్నే అదే పని చేశారు. ఎక్కువ అనుభవం గల్గిన తప్పులు చేయవద్దని హెచ్చరించిన మిత్రులను శత్రువులుగా భావించారు ఇంకెవరి వద్ద సంచిత మనకు సహాయం లాడని అందుచేత స్వశక్తి మీదనే ఆధారపడటం అవసరమైందని నిర్ణయాలకి వచ్చారు

ప్రపంచ విప్లవోద్యమాన్ని చీలదీస్తున్నారు

"స్వశక్తిమీదనే ఆధారపడాలి" అనే జాతీయతత్వ సిద్ధాంతం ఆ విధంగా సచ్చింది వాస్తవానికి దాని అర్థం ప్రపంచ విప్లవోద్యమాన్ని వ్యక్తిగత విభాగాలల్లోంచి, గ్రూపులల్లోంచి చీలదీయడమే అవుతుంది.

ఆవిధంగా యీ పెటిబూర్జువా సంకుచిత జాతీయతత్వం చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వ సిద్ధాంతంగాను, ప్రభుత్వ విభాగంగాను తయారు చేయబడింది.

వి.ఐ. లెనిన్ ఇలా వ్రాశారు: 'అ' అనే అక్షరం చదివినవాడు దాని తరువాత ఆ అనే అక్షరం కూడా చదవాలి. జాతీయతత్వాన్ని అవలంబించినవాడు సహజంగానే తన జాతి చుట్టూ తన జాతీయ కార్మికవర్గ ఉద్యమం చుట్టూ, ఎత్తయిన గోడను నిర్మించుకోవాలని వాంఛిస్తాడు తాను అవలంబించే చీలదీసే ఎత్తుగడలవల్ల, అన్ని దేశాల అన్నిజాతుల, అన్నిరకాల శ్రామికులు ఐక్యం కావాలని సమీకరించబడాలని ఇచ్చే నినాదాన్ని పూజ్యంగా చేస్తున్నాడనే విషయం మరిచేసే ఆతడు కలవరపడిపోతాడు." (లెనిన్ రచనలు, రష్యన్ ప్రచురణ, సంపుటి-6, పేజీలు 474-75)

జాతీయ తత్వంలో గ్రుడ్డివారై పోయి చైనా వాయకులు, ప్రజల అంతర్జాతీయ పోరాటంకంటే తమ వ్యక్తిగత పరువు ప్రతిష్టలకే ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నారు. వారి లక్ష్యాలు వేరు. వారి ప్లానులు వేరు.

ఆపరేషన్‌కు రోగులను సిద్ధపరచ నిరాకరించిన డాక్టర్‌పై క్రమశిక్షణ చర్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 13

నిజామాబాద్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ అబ్దుల్ అలీపై ఆపరేషన్‌కు సిద్ధపరుస్తున్న రోగులకు అనస్తీసియా ఇవ్వడానికి నిరాకరించి ఆస్పత్రి మానవరంచేంటెంట్‌ను ధిక్కరించినందుకుక్రమశిక్షణా చర్యకొంటున్నట్టు నేడు ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ చెప్పారు.

శ్రీయుతులు జి. రాజారాం, ఎస్. వెంకటస్వామి తెచ్చిన శాల అటెన్షన్ తీర్మానంపై మాట్లాడుతూ మంత్రి ఆ ఆస్పత్రిలో అనాస్తీసియా ఇవ్వడానికి యోగ్యతలు కలిగిన డాక్టరు, అబ్దుల్ అలీ ఒక్కడే ఉన్నారని ఆయన జూలై 6వ తేదీవాడు ఆపరేషన్ చేయవలసిన రోగులు ఉన్నారని మానవరంచేంటెంట్ ముందుగా చెప్పినప్పటికీ మత్తుమందు ఇవ్వనిరాకరించాడని అన్నారు. అంతకు ముందురోజున ఆయన గైర్హాజరైనాడు. ఈ డాక్టర్ వైఖరిని చూసి రోగుల బంధువులు వారిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ తీసుకునివెళ్ళారని మంత్రి చెప్పారు.

తన ప్రవర్తనకు సంజాయిషీ చెప్పుకోవాలని ఆ డాక్టర్‌కు సూపరింటెండెంట్ అడుగగా ఆయన మంత్రితో సహా నీ ఇష్టం వచ్చినవాడికి ఎవడికైనా ఫిర్యాదు చేసుకో పో అని అన్నాడని తెలుస్తున్నదని మంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ రాజారాం (కాంగ్రెస్) ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొని వస్తూ నిజామాబాద్ ఆస్పత్రిలో గ్రూపు మరణశాస్త్రాలు మితిమీరినవి. వైద్య సిబ్బంది మధ్య సహకారం అవగాహనలేదని, పేద రోగులను ఎప్పుడూ ఖాతరు చేయడంలేదని ఆస్పత్రిలో మేకలు గొర్రెలు, గాడిదలు ఇతర జంతువులు విచ్ఛలవిడిగా తిరుగుతూ అది పశువుల ఆస్పత్రేమోనని అనిపించేలా ఉన్నదేతప్ప మనుషుల ఆస్పత్రిగా లేదని అన్నారు.

రేడియో నాటకాల పోటీలకు గడువు

న్యూఢిల్లీ, జూలై, 13

ఆకాశవాణి నిర్వహించే అంతర్విశ్వవిద్యాలయ నాటికల పోటీలుత్వరలోనే జరుగుతాయి. విశ్వవిద్యాలయ విద్యార్థులకే పరిమితమైన ఈ పోటీలు అన్ని ప్రాంతీయ భాషలలోనూ, ఆంగ్లంలోనూ జరుగుతాయి. ఒక్కొక్క విశ్వవిద్యాలయం భాషకొక్కటి చొప్పున ఎన్ని భాషలలోనైనా నాటికలు పంపవచ్చును. ఆ నాటిక విశ్వవిద్యాలయం విద్యార్థి మూల రచన అయివుండాలి. నాటిక ప్రసారపు గడువు 30 నిముషాలు మించి వుండరాదు.

హిందీ యేతర విశ్వవిద్యాలయాలలోని హిందీ మాతృభాష కాని విద్యార్థులకు అదనంగా మరొక పోటీ వుంటుంది. పోటీకి పంపే హిందీ నాటిక మూల రచన అయివుండవచ్చు లేక ప్రాంతీయ భాషా గ్రంథం యొక్క హిందీ అనువాదం అయివుండవచ్చు. పురాణం లేక ఆధునిక రచన యొక్క రేడియో అనుసరణ కావచ్చు.

కళాశాలలనుంచీ, విశ్వవిద్యాలయాలనుంచీ సమీపంలోనిఆకాశవాణి కేంద్రాలకు పోటీ నాటికలు చేరవల్సిన తేదీ 1964 సెప్టెంబరు 5. రేడియో నాటికల రచనలో విశ్వవిద్యాలయ విద్యార్థులలో మేధావంతులైన వారిని ఎంచడానికిగానుఈ పోటీలు1968 నుంచీ ఏటేటా నిర్వహిస్తున్నారు.

రైలు-రోడ్డు వంతెనపై కేంద్రనిర్ణయం గురించి రాష్ట్రానికి తెలియదు

హైదరాబాదు, జూలై 13
(పి. టి. ఐ.)

గాజుగుట్ట వద్ద గోదావరి పైన రైలు-రోడ్డు మిశ్రమ వంతెన నిర్మాణం గురించి కేంద్ర అర్థిక మంత్రిత్వశాఖ నిర్ణయం గైకొన్నట్టు అక్కడి అధికార సమాచారమేదీ అందలేదని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు.

నిర్మాణ వ్యయంలో కొంత భాగం భరిస్తే పథకాన్ని సవ్యమే ప్రారంభించ వలసిన ఆవశ్యకతను గురించి గత సమావేశ సమావేశంలో జరిగిన మంత్రుల స్థాయి చర్చలలో పొక్కి చెప్పటం జరిగిందని, చర్చల పర్యవసానం ఏమైనదీ ఇంకా తెలియవలసి ఉన్నదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఉభయ గోదావరి జిల్లాల మధ్య వివిధ ప్రాంతాల నుండి రాజధానికి రాకపోకలకు ఈ రైలు-రోడ్డు నిర్మాణం అత్యధికంగా ప్రయోజనకరం కాగలదన్న దృష్టితో నిర్మాణం పని చేపట్టడానికి నిరంతరం అభ్యర్థనలు చేయడం జరుగుతూనే ఉంది ఆ స్థలం వద్ద రైలు వంతెన నిర్మించడానికి రైల్వేశాఖ ఇంకా నిర్ణయించింది.

వంతెన సత్వర నిర్మాణాన్ని కోరుతూ కాకినాడ వాస్తవ్యుడు శ్రీ మరువాడ రామమోహన్ ఇటీవల ప్రధానోపదేశం చేశారు. రవాణాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి. యస్. రాజు హామీని పురస్కరించుకొని ఆయన ప్రయోజనకర విరమణ చేశారు.

రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాకింద కోటి రూపాయలు సమకూర్చడానికి అంగీకారం తెలిపింది.

గత యేడాదిలో ప్రత్తిపంట విశేషంగా పెరుగుదల

న్యూఢిల్లీ జూలై 13

దేశంలో ప్రత్తిసంట 1963-64లో 19 549,000 ఎకరాలలో వేయగా 5.492 000 బేళ్లు (బేళ్ళొక్కటి 392 పౌనులు) పండినదని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ వారాంతక ఆర్థిక గణాంక వ్యవహారాలపై కార్యదర్శి శాఖ్యాలయం నేడొక పత్రికాప్రకటనలో తెలియజేసింది. అంతకు పూర్వపు యిలాగే యిలావుంది: 1962-63లో 19 885.000 ఎకరాలలో ప్రత్తిసంట వేయగా, 5 274,000 బేళ్లు ప్రత్తి అయింది. ప్రస్తుత సంవత్సరంలో ప్రత్తి పంట యింతకుముందెన్నడూ లేనంత ఎక్కువ.

ప్రత్తిపంట వేసిన భూమి విస్తీర్ణం పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఎక్కువ. పంటకొచ్చుదల పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌ల జిల్లాలకు ఉత్పత్తి అంచనాలు కోతల సమయంలో జరిపిన సమీక్షా పరిశోధనల ఆధారంగా తయారు చేయబడ్డాయి.

కామారెడ్డి కళాశాలకు 5 లక్షల రూపాయలు విరాళం సేకరణ

(ఆంధ్రభూమి విలేఖరి)
నిజామాబాద్, జూలై 13

కామారెడ్డిలో యిటీవల ప్రారంభించిన కళాశాలకు, సెరూహూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అని పేరు పెట్టాలని నిర్ణయించారు.

కళాశాల భవనాలకై సేకరించవలసిన 10 లక్షల రూపాయలలోను విరాళాల ద్వారా ఇప్పటికే 5 లక్షల రూపాయలు వసూలైనాయని, కళాశాల భవనాల నిర్మాణం ప్రారంభమైనదని కాలేజీ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి చెప్పారు.

కళాశాల భవనాలకు 2 లక్షల రూపాయలు పెట్టి 300 ఎకరాల స్థలాన్నికొన్నారుఇందులో 200 ఎకరాల స్థలాన్ని ఇంజనీరింగు కళాశాలకై కేటాయించారు. ఇంజనీరింగు కళాశాలను వచ్చే వేసవి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.

కామారెడ్డి కళాశాలకు 76 మంది విద్యార్థులు దరఖాస్తులు పెట్టారు. ప్రస్తుతం హైస్కూలు భవనాలలోనే కళాశాలను నడపటానికి నిర్ణయించినట్టు కూడా ఆయన చెప్పారు.

తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి నిచ్చే క్రొత్త రాగిపంట

న్యూఢిల్లీ, జూలై 13

త్వరగా కోతకు వచ్చే కో-7 అన్న క్రొత్త రాగి (చోడి, కెదు) వంగడాన్ని కోయంబత్తూరు జొన్నల ఉత్పత్తి కేంద్రం వారు సృష్టించారు ఈ క్రొత్త రకం రాగికి ఎక్కువ నీరు అక్కర్లేదు కాని దిగుబడి ఎక్కువగా ఇస్తుంది.

కో-7 రకం రాగి నారు నాటిన 80 రోజులలో కోతకొస్తుంది. ఇది పడుటన ఎకరాకు 3350 పౌన్లు ధాన్యం చొప్పున దిగుబడి ఇస్తుంది మంచి పొలం వంతమైన భూములలో నయితే ఎకరాకు 4980 పౌనుల దిగుబడి కూడా లభిస్తుంది.

పొరు నిమిత్తం ఈ కో 7 రాగి విత్తనాలను మార్చి మొదటి వారంలో చల్లాలి. మూడు వారాల తర్వాత నారు నాట వచ్చును.

కర్నూలులో సారస్వత పరిషత్తు పరీక్షలు

కర్నూలు, జూలై 13

ఆంధ్ర సారస్వత పరిషత్తు కర్నూలు శాఖ వ్యవస్థాపకులు శ్రీ భాస్కర పంతుల మాణిక్యశర్మ ఇలా ప్రకటిస్తున్నారు:

"ఈ మాసం 26వ తేదీన జరుగు ఆంధ్ర సారస్వత పరిషత్తు వివిధ పరీక్షలు కర్నూలు ఆర్యన్ కోఆపరేటివ్ బ్యాంకు భవనములో జరుగులాగున నిర్ణయింపబడినది. పరీక్షార్థులు నిర్ణీత శాలములో పై భవనమునందు హాజరు కావలయును.

"ఈ పరీక్షలకు తర్వీదు నిచ్చుటకు నరసింగరావుపేటలో ఉచిత తరగతులు నడుపబడుతున్నవి". (స్వ వి.)

యలమంచిలి తాలూకా రైతులకు శిస్తు రెమిషన్లు

హైదరాబాద్, జూలై 13 (పి.టి.ఐ.)

విశాఖపట్నం జిల్లాలోని యలమంచిలి తాలూకా గత సంవత్సరం వరదలకులోనైనదని పరిస్థితులకు గురి యైనకారణంగా ఆ తాలూకా రైతులకు శిస్తు రెమిషన్ మంజూరు చేసినట్టు రెవెన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ చేశారు.

పాలుగడ్డాలు, అంతకు తక్కువంట వచ్చిన పొలాలకు పూర్తి రెమిషన్, అరణాలకు లోపు వంట వచ్చిన పొలాలకు సగం రెమిషన్ చొప్పున ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

పశు గ్రాసం సరఫరా, ఇళ్లు కూలిపోయినవారికి 30 రూపాయల చొప్పున నగదు గ్రాంట్లు, వరదలవల్ల నివాసాలు కోల్పోయిన వారికి చీరెల సరఫరా మొదలైన సౌకర్యాలనుకూడా కల్పించినట్టు మంత్రి తెలియ చేశారు.

వాణీ రమణరావు జిల్లాపరిషత్ అధ్యక్ష పదవికిపోటీచేసేసూచన

(ఆంధ్రభూమి విలేకరి)
భద్రాచలం, జూలై 13

భద్రాచలం సమితి అధ్యక్షురాలైన శ్రీమతి వాణీరమణరావు ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షుడపదవికి పోటీచేసే సూచనలు కనబడుతున్నవి.

ప్రజానివాళ్ళ!

నికింద్రాబాదులో రెంట్ కంట్రోలర్ నియామకం అవసరం

ఆర్యా,

నికింద్రాబాదు పట్టణంలో రెంట్ కంట్రోలర్ లేక సుమారు 5 నెలలుగు మాసములు అయినది. అయినప్పటికి ప్రభుత్వమువారు ఇంతవరకు నియమించినట్లు లేదు. కాబట్టి నగరములో ముఖ్య పట్టణమైన నికింద్రాబాదులో ప్రభుత్వమువారు ఇంత అలక్ష్యత వహించడం సమంజసమైనదేనియం కాయిదా అమలుకొట్టుట ప్రజలు పోయినవాటుల పన్నులకొరకు జరిగేవని సూచ్యము అక్కడ హెడ్ క్లర్కు పేరులు వాయిదా వేయటము తప్ప జరిగే విచారణ ఏమీ లేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే నికింద్రాబాదులో రెంట్ కంట్రోలర్‌ను నియమించి ప్రజలను వ్యవహారాన్ని ప్రయాసలనుండి తప్పించాలని కోరుకున్నాను.

ఇమ్మడిశెట్టి అనంతం
నికింద్రాబాద్

* * *

మేడిచల్‌లో బస్ షెల్టరు అవసరం

ఆర్యా,

మేడిచల్ మండి ప్రతి రోజు అనేకవేల 12 బస్సులు నడుస్తుంటాయి, హైదరాబాదు, నిర్మల్, మెదక్, నిజామాబాదు, పేములవాడ ఆదిలాబాదు మొదలైన ప్రాంతాలనుండి ప్రయాణీకులు వచ్చివెళ్ళుతుంటారు.

బస్సుఆగే స్థలంలో షెల్టర్ లేకపోవడంవలన ప్రయాణీకులకు వర్షాకాలం వేసవికాలాలలో చాల యిబ్బందికలుగుతున్నది.

సాధ్యమైనంత త్వరలో ఆర్.టి.సి వారు షెల్టర్ నిర్మాణముకు పూనుకోవాలని మనవి.

మేడిచల్ డి. వి. నర్సింహారావు
(పురపాలక సంఘసభ్యులు)

* * *

అన్‌ట్రైన్డ్ టీచర్ల సమస్యలు

ఆర్యా,

మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపాధ్యాయవృత్తిలో శిక్షణ పొందని అన్‌ట్రైన్డ్ టీచర్లు అధికసంఖ్యలో వున్నారు. సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగు కొరకు 50 సీట్లు మాత్రమే వున్నవి. ఈ సందర్భంలో ఇటీవల జరిగిన సెలెక్షన్ 1958 లో సీట్ల కొరకు దరఖాస్తులు పెట్టినవారి వరకే జరిగింది. ఇంకా సెలక్టు కావలసిన వారు చెక్కుమంది వున్నారు.

హైదరాబాదు జిల్లాలోని ఉపాధ్యాయులకు సెకండరీ బేసిక్ ట్రైనింగు నిమిత్తం రెండు కేంద్రాలలో 2 వందల సీట్లను ప్రత్యేకించడం జరిగిందని ఆక్కడ జరిగిన సెలెక్షన్ 1960-61 వరకు సీట్ల కొరకు దరఖాస్తులు పెట్టినవారి వరకున్నది. దీనిదృష్ట్యా మహబూబ్ నగర్ జిల్లా సీనియర్లు అంతా జూనియర్లుగాను, హైదరాబాదు జిల్లాలోని జూనియర్లు అంతా సీనియర్లుగాను మార్పు చెందుతున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు కూడ అధిసీట్లను ప్రత్యేకించి జిల్లాలోని అన్‌ట్రైన్డ్ టీచర్లు అందరికి ట్రైనింగ్ పొందే అవకాశం త్వరలో కల్పించవలసిందని రాష్ట్ర విద్యాధికారులను కోరుతున్నాను.

ఒక ఉపాధ్యాయుడు
పాడ్‌నగర్.

* * *

ఇది నిజమే

ఆర్యా,

"ఆంధ్రభూమి" జూలై 1వ తేదీ నిజమేనా యిది? అనే శీర్షికతోనంపాదకీయం వ్రాస్తూ, స్వతంత్రపార్టీ వాయకుడు మసానీగారు చేసిన ప్రకటన ప్రస్తావించి, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు బరాక్ రేపు పట్టణమైనబస్సాకు 10,192 బస్తాల బియ్యాన్ని ఎగుమతి చేసినమాట నిజమేనా? ప్రభుత్వంయిలా ఎందుకు చేసిందని ప్రశ్నించారు. ఇది వాస్తవమే ఈవిషయమై మసానీకూడా తర్వాత ఒక ప్రకటన చేశారు. ఈసందేహం పెక్కుచోటలో వున్నదని. కాని యిది వాస్తవమని తెలియజేశారు.

ఇది యిలావుండగా, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారొక ప్రకటనచేస్తూ విదేశాల్లోని భారతీయులకు మాత్రమే ఆ బియ్యం వాడుకోటానికి విలుగా ఎగుమతికి కేంద్రప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు

రోజులు లేక ప్రజలు బాధపడుతున్నారంటే, అయితే కేకలు తినమను అన్నదట ఎవరో రాణి స్వతంత్రములు అవసరాలకు ధరలు పెరిగి, కిరోసిన్ పాయిల్ పాయిల్ ముందు రేషన్ కార్డులు పట్టుకుని పడిగాపులు కాస్తుండగా అతర్జాతీయ ప్రతిష్ఠకోసం విదేశాలకు ఎగుమతి చెయ్యటం అర్థరహిత విధానం. కేంద్ర ప్రభుత్వం యిక ముందైనా యిలాంటి అవాంతరాలు జరగకుండా చూస్తుందా?

హైద్రాబాద్ ఎన్, శూలపాణి

ఇంకను మరియొక రాలీస్ ఉత్పత్తి!



రాలీస్ 16 ఎకానిస్టు ఫాను

ఇండ్లలోను, పరిశ్రమలలోను వాడుటకు.
దానికి రెండు—సంవత్సరముల గ్యారంటీ గలదు
తయారుచేయుటలో రాలీస్‌వారి శ్రద్ధ వలన మీకు అద్భుతమైన ఫాను లభించును!
తయారుచేయువారు: రాలీఫాన్ లిమిటెడ్ ముంబుండ్, బొంబాయి-౧౦
BI-RFN-61

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. లెల్లె ఇంజనీరింగ్ కంపెనీ,
144 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

ఐ-డి-యల్ టుటోరియల్ కాలేజి

నింబోలిఅడ్డ, కాచిగూడా (ఆం. ప్ర)

హెచ్. యస్. సి. తెలుగు తరగతులు స్త్రీలకు ఈ దిగువ నుదహరించబడిన సమయంలో నిర్వహించబడును.

సమయము: సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 వరకు ఉద్యోగముచేయు స్త్రీలకు మంచి తరుణము. చేరదలచిన వారుపై విలాసమున తెలుసుకొనగలరు. తరగతులు 15-7-64 నుండి ప్రారంభింపబడును.

యం. సి. శాస్త్రి
ఇన్‌ఛార్జి — తెలుగు విభాగం

వాణిజ్య భూమి

కన్సాలిడేటెడ్ కాఫీ, మదుర మిల్స్ వాటాల ధరల పెరుగుదల

హైదరాబాదు, జూలై 13

నేడు హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజీలో ఇండియన్ డెటోనేటర్స్ కంపెనీ క్రొత్తపేర్లు మార్కెట్‌లోకి రావటమే నేటి ఎక్స్ఛేంజి వ్యాపారంలోని విశేషము. మిగిలిన అన్ని కంపెనీలవాటాలు చేతులు మారకుండా స్థిరంగా ముగింపు ధరల వద్దనే ఉన్నాయి. ప్రధాన కాస్ట్ వాటాల జాబితాలో నిజాం సుగర్ 4 శాతం వాటాలలో స్థిరంగా ముగింపు ధర 16-00 వద్దనే జరాలు జరిగాయి.

ముగింపు ధరలు (జూలై 13)

అర్డినరీ వాటాలు:— ఆజంజాహి 47-00; డి. సి. ఆర్. 78-00; ఎం ఎస్ కె. 1-50; సిర్ సిల్క్ 7-75; ఉస్మాన్ షాహి 45-00; సూర్యలక్ష్మి 10-0; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 50-00; సిర్పూర్ పేపర్ 12-37; కెమికల్ ఫార్మ్యూటికల్ 28-00; కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00; బయో కెమికల్ 3-75; రోలర్ ఫ్లోర్ 4-81; ఆంధ్ర కాస్టాన్ సిమెంట్ 22-00; పాటరీస్ 12-00; పన్నం సిమెంట్స్ 100-00; ఆటోఫిన్ 50-00; అల్విన్ మెటల్స్ 12-00; కన్‌స్ట్రక్షన్ 31-00; మోపెడ్స్ ఇండియా 5-00 ఇండియన్ డెటోనేటర్స్ 109-00.

ప్రిఫరెన్స్ వాటాలు: నిజాంసుగర్ 5 శాతం 19-75, నిజాం సుగర్ 4 శాతం 16-00, సిర్పూర్ పేపర్ 6 శాతం 85-00 సిర్ సిల్క్ 6 శాతం 125-00; వజీర్ సుల్తాన్ 7 శాతం 92-00 పన్నం సిమెంట్స్ 9.3 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3 శాతం 50-00. సూర్యలక్ష్మి 9.5 శాతం 10-00 ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00. ఎస్. ఎస్ రైల్వే 6 శాతం 224-00.

